జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 20 | జూన్ | 2025 ◆ పేజీలు : 4



## రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం...

### ఎమ్మెల్యే రాగమయి



- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి జూన్19(ప్రజా జ్యోతి):** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మిగతా 2 లో...

## ఇందిరమ్మ ఇండ్లను...
# లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు మిగతా 2 లో...







# మహిళ సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

- మహిళా పక్షపాతి కాంగ్రెస్
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక మహిళల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు నిస్తుందని అన్నారు.ఆనాది నుండి కాంగ్రెస్ మహిళా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతో లో మహిళలు మిగతా 2 లో...



## బాబోయ్...
# కుక్కల బెడద...
## పరిష్కారమే లేదా...?

- మంగాపురం పోవాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని పోవాల్సిందే.

కొత్త కొత్తూరు గ్రామం నుండి మంగాపురం వెళ్లాలంటే ప్రాణం అరచేతులో పెట్టుకొని వెళ్లాల్సిందేనని గ్రామవాసులు భయపడుతున్నారు. కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందరి పైన దాడి చేస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. వివిధ గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా గ్రామాలలో కుక్కలను బందించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.

◆ నేలకొండపల్లి, ప్రజాజ్యోతి

2 లో..

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి...)

డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదల, ఓపిక,ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిన నాయకుడని, మీలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నీతి నిజాయితీగా ప్రజలకు పరిపాలన సేవలు అందిస్తున్నామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ, ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంటగ్యాస్,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి, ఆయనను ప్రధానమంత్రిని చేయడమే మా లక్ష్యం అని అన్నారు. అలాంటి నాయకులను ప్రధానమంత్రిని చేస్తే నిరుపేదలు దేశంలో ఎంతో అభివృద్ధిలోకి వస్తారని ప్రతి ఒక్కరూ సహకరించి ఆయనను ప్రధానమంత్రి చేసే విధంగా అందరూ పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ మండల అధ్యక్షులు గాదె చెన్న కేశవరావు,శివవేణు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వినుకొండ కృష్ణ,కమల్ పాషా ,యూనస్,రఫీ, దూదిపాల రాంబాబు, చారి గఫార్,రామారావు,షరీఫ్, చల్లగుండ్ల కృష్ణయ్య, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## మహిళ సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం






(మొదటి పేజీ తరువాయి...)

ధైర్యంగా ఆత్మగౌరవంతో బతకవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు అవమానాలు చూసామని అన్నారు. మహిళా పేరు మీదనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది ఏకైక కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించినారు, అదే విధంగా ఖమ్మం నగరంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్త గుంటి భవాని ఇంటి దగ్గర సన్న బియ్యంతో అన్నం వండి తిన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుంపా రూప, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాను, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కుమారి, కొత్తగూడెం భద్రాద్రి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , దామా స్వరూప,బిక్కసాని స్వరూప,దేవత్ దివ్య,కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ,కె సుగుణ,సుగుణ,ప్రతిభారెడ్డి,లక్ష్మి,నీలవేణి,రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# కుక్కల బెడద.. పరిష్కారమే లేదా?

**నేలకొండపల్లి, జూన్ 19 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని కొత్త కొత్తూరు గ్రామం నుండి మంగాపురం వెళ్లాలంటే ప్రాణం అరచేతులో పెట్టుకొని వెళ్లాల్సిందే నని గ్రామవాసులు భయపడుతున్నారు. కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందరి పైన దాడి చేస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా గ్రామాలలో కుక్కలను బంధించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.



రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువుల పై కుక్కలు దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాల పై వెళ్లే వారిని వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్ కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు. జిల్లాలో దాదాపుగా ప్రతి గ్రామంలో సుమారు 100 నుంచి 200 వరకు కుక్కలు ఉన్నట్లు సమాచారం.

### మూగజీవాలపై దాడి..

మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల దాడిలో పలువురికి చెందిన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు మృత్యువాత పడ్డ సంఘటనలు సైతం ఉన్నాయి. వారం రోజుల క్రితం మండలంలో గ్రామాలలో పలు గేదెలు, ఆవుల పై కుక్కలు దాడి చేశాయి. సంబంధిత గేదెలు వికృత చేష్టలకు పాల్పడుతూ దారిన వెళ్లే జనం పైన దాడులు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. కుక్కలు దాడి చేయడం వల్ల పదుల సంఖ్యలో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నట్లు అంచనా ఉంది.

### బయపడుతున్న జనం..

కుక్కల స్వైర విహారంతో నేలకొండపల్లి నుండి మంగాపురం వెళ్లాలంటే ప్రాణం అరచేతులో పెట్టుకుని పోవాల్సిందే అని జనం జంకుతున్నారు. కొత్త కొత్తూరు, నాచేపల్లి వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా సేద తీరుతున్నారు. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారి పై కుక్కలు దాడికి పాల్పడుతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.. శునకాల బెడద నివారణకు తొందరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- ప్రజాపోరాట యోధుడురాహుల్ గాంధీ...!
- పాలేరు సేవా దళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు.



**నేలకొండపల్లి, జూన్ 19 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే యోధుడని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం ను పురస్కరించుకొని గురువారం పాలేరు నియోజవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్నానాయకుడు రాహుల్ గాంధీఅని అన్నారు.దేశంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా ప్రజల మధ్య నెలకొన్న మత విద్వేషాలను రూపుమాపుతూ,ప్రజల కష్టలను తెలుసుకోవడమే కాకుండా దేశాన్ని ఐక్యం చేస్తూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర ద్వారా సుదీర్ఘ పాదయాత్ర చేసిన ఏకకై నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాలతో రాష్ట్రంలో బిసి లకు 42% రిజర్వేషన్లు,యస్సి వర్గీకరణ, 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ని ఈ దేశ ప్రధానిగా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరం కూడా కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బయ్య,కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,గాదె నరసింహారావు,మార్తి వెంకటరామయ్య ,గుండా శంబయ్య, ,గోళ్ళ రామయ్య, బచ్చలకూరి ప్రసాద్ , వాసంశెట్టి వెంకటేశ్వర్లు,కందికొండ నారాయణ రావు, బచ్చలకూరి సత్యం,షేక్ నాగుల్ మీరా, బచ్చలకూరి వినోద్ ,షేక్ సైదా, షేక్ షాజహాన్, మీసాల విజయ్ గరిడేపల్లి నాగరాజు,గడిపల్లి నవీన్,గుండా నరేష్, గడిపల్లి శ్రీను,బచ్చలకూరి తనయ్,షేక్ మహబూబ్ పాషా,షేక్ లాల్ పాషా,మార్తి సురేష్ , బచ్చలకూరి వంశీ,మార్తి బాలరాజు,షేక్ రాహుల్, బచ్చలకూరి వినయ్, , కొత్తపల్లి సాయి కిరణ్,బచ్చలకూరి అఖిల్ , దండ్యాల ఉమేష్,షేక్ జానీ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుని తల్లి గుడికందుల సావిత్రి మృతి

- కుమారుడు కోటేశ్వరరావుకి గాయాలు





**బోనకల్ / పెనుబల్లి, జూన్ 19, (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతి పరురాలు గుడికందుల సావిత్రి గురువారం అసెంబ్లీ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు, వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన గుడి కందుల సావిత్రి తన



కుమారుడు గుడికందుల కోటేశ్వరరావుతో కలిసి ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి వెళుతున్న క్రమంలో వియ్యం బంజర వద్ద లారీ ఢీ కొట్టడంతో సావిత్రి మృతి చెందారు,కోటేశ్వరరావుకు మేజర్ గాయాలు అవ్వడంతో హాస్పటల్ తరలించారు.కోటేశ్వరరావు గతంలో పెద్దబీరవల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు, ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టీచర్ల ఎంపికలో కొడుకు–కోడలు ఉద్యోగం సాధించి సత్తుపల్లిలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. సావిత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి

## మహమ్మద్ నజీరుద్దిన్ ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** గురువారం కూసుమంచి మండలం,కూసుమంచి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్.నజీరుద్దీన్ ఇటీవల ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు ఆపరేషన్ చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ పాల్గొన్నరు

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ
- మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్
- అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, శ్రేణులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు, యువజన కాంగ్రెస్ జిల్లా బాధ్యులు యడ్లపల్లి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడిబాటలో భాగంగా విజయవంతంగా స్పోర్ట్స్ డే

- ఎన్రోల్మెంట్ పెంచే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి
- ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ





**పెనుబల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీఎం బంజర, కుప్పెనకుంట్ల పాఠశాలలను గురువారం ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలో ప్రతి పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ లు పెంచే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం మొత్తానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభంలోనే వెనుక బడిన విద్యార్థులను గుర్తించి, వారి సామర్థ్యాన్ని పెంచడానికి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా టీమ్ వర్క్ చేస్తూ పాఠశాలకు సమాజంలో మంచి గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ తోపాటు మండల విద్యాశాఖాధికారి యస్ సత్యనారాయణ మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలో వర్షపు నీటి సమస్యలను పరిష్కరించడానికి చర్యల భాగంగా, ఐటీ హబ్ నుంచి మరియు కొత్తగూడెం రోడ్లో నిర్మాణం జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఈ రోజు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.పరిశీలన సమయంలో పనుల పురోగతిని సమీక్షించారు. డ్రైన్ నిర్మాణం నాణ్యత మరియు సమర్థవంతంగా జరిగేలా చూడాలని, ముఖ్యంగా వర్షాకాలంలో నగరంలోని వర్షపు నీరు నిలిచే సమస్యలు తలెత్తకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.డ్రైన్ నిర్మాణం క్రమబద్ధంగా సాగిపోవాలి.ఎక్కడైనా నీరు నిలిచే పరిస్థితులు ఉండకూడదు.పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలి.స్థానిక ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిర్మాణ ప్రదేశాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి.ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ కి సమగ్ర నివేదిక అందిస్తూ, డ్రైన్ నిర్మాణానికి ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను మరియు రూపకల్పనను వివరించారు. డ్రైన్ నిర్మాణం పూర్తయ్యిన తర్వాత చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఉండేలా ప్రణాళిక బద్ధంగా ఉంచుతామని అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, "వర్షాకాలానికి ముందే డ్రైన్ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారుల మధ్య సమన్వయం తో పనులు వేగవంతంగా పనిచేయాలన్నారు.

## హెచ్ సి ఎల్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

- డిఐఈఓ కే రవిబాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా లో ఈ నెల 21వ తేదీ, శనివారం న్యూ చైతన్య అకాడమీ, ఫస్ట్ ఫ్లోర్, మేకల భిక్షమయ్య కాంప్లెక్స్, బస్సు డిపో ప్రక్కన, ఖమ్మం లో హెచ్ సీ ఎల్ టెక్ [HCL tech ] ఆధ్వర్యం లో 2023-24 మరియు 2024-25 విద్య సంవత్సరాలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగం లో ఐటీ, డీపీవో జాబ్ అవకాశం కల్పించడం కొరకు జాబ్ మేళ నిర్వహిచనున్నట్లు డీఐఈవో కే. రవిబాబు తెలియచేసారు.బైపీసీ, సీఇసీ, హెచ్ సి ఎల్ ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు, 75% మార్కులు సాధించిన వారు అర్హులు అని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 21వ తేదీ, శనివారం నాడు న్యూ చైతన్య అకాడమీ, ఫస్ట్ ఫ్లోర్, మేకల భిక్షమయ్య కాంప్లెక్స్, బస్సు డిపో ప్రక్కన, ఖమ్మంకు ఉ.9.00 గంటల నుండి సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.ఎస్ఎస్సి పాస్,మెమో,ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ / ఆన్లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు నఖలు, ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఐఈవో కే. రవిబాబు, విద్యార్థులను కోరారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్స్ 8341405102 ద్వారా HCL హెచ్ సి ఎల్ ప్రతినిధిని సంప్రదించాలని పేర్కొన్నారు.

## గంధం వంశీ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్-1 క్లబ్ సభ్యులు



**బోనకల్,జున్19:** మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన బీఎస్పి మధిర నియోజకవర్గ కన్వీనర్ గంధం వంశీ ఇటీవలే ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి జారిపడి మరణించారు.గురువారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాల్లో ప్రెస్ క్లబ్-1 అధ్యక్షులు దేగల వేలాద్రి,ఉపాధ్యక్షులు మందా సత్యానందం,గౌరవ సభ్యులు మాగి ముఖేష్,తగరం రమేష్,ఎన్ఎస్ యుఐ జిల్లా జనరల్ సెక్రటరీ ఇరుగు నవీన్,బీఎస్పీ మధిర నియోజకవర్గ అధ్యక్షులు దారెల్లి రమేష్,పెద్దబీరవల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉసికల రమేష్ తదితరులు పాల్గొని వంశీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వేలాద్రి మాట్లాడుతు వంశీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ,వంశీ లాంటి యువ నాయకున్ని కోల్పోవడం బాధాకరమని మండ లంలో పలు ప్రజా సమస్యల కోసం పోరాటంలో వంశీ ముందుండేవాడని గుర్తు చేసుకున్నారు,కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరారు.

## స్వర్ణిక స్వచ్ఛంద సంస్థ నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సంస్థ డైరెక్టర్ వలపర్ల రవి



**కల్లూరు జూన్ 19(ప్రజా జ్యోతి ):** స్వర్ణిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సంస్థ డైరెక్టర్ వలపర్ల రవి. బుధవారం కల్లూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ లో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ నిర్వహించారు.ప్రతినెల కొంతమంది నిరుపేదలను గుర్తించి వారికి నిత్యవసర సరుకులను పంపిణీ చేయడంలోనూ నిరుపేదలకు దుస్తులు పంపిణీలోనూ సంస్థ పరంగా సహాయ కార్యక్రమాలు వేగవంతం చేస్తామని దాతల సహకారంతో సత్తుపల్లి పట్టణంలోని ప్రముఖుల ద్వారా విరాళాలను సేకరించి నిరంతరం ప్రక్రియగా కొనసాగిస్తామని స్వర్ణిక స్వచ్ఛంద సేవ సంస్థ యొక్క లక్ష్యం. నిరుపేదలు అంగవైకల్యం కలిగిన వారు వికలాంగులకు సైతం ఎల్లవేళలా సహాయ కార్యక్రమాలకు శ్రీకారం అందించడంలో ముందుంటుందని సమస్త డైరెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఇబ్బంది వెంగళ వెంకటేశ్వర్లు స్వర్ణికా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు కల్లూరు పట్టణ స్థానికులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**బోనకల్,జూన్ 19,(ప్రజాజ్యోతి ):** వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధుల ఆశ్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు ఆధ్వర్యంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. వృద్ధులు రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షుతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. పాపారావు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పాటుపడే నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రజల మదిలో నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ మొండితోక శాంసన్,వృద్ధుల ఆశ్రమ ఇంచార్జ్ పి కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- తెలుగుదేశం మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ



**బోనకల్,జూన్ 19,(ప్రజాజ్యోతి ):**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజ ముఖ్యమంత్రివర్యులు, విశ్వ విఖ్యత నట సార్వభౌమ, పద్మశ్రీ అవార్డు గృహీత స్వర్గీయ నందమూరి తారక రామా రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రాయ నపేట గ్రామంలో ఈనెల 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు, జాతీయ అధికార ప్రతినిధి టిటిడి మెంబర్ నన్నూరి నర్సిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు మధ్యాహ్నం రెండు గంటలకు పార్టీ కార్యాలయం వద్దకు రావాలని, పార్టీ కార్యాలయంలో నుండి బైక్ ర్యాలీ గా రాయాన్నపేటకు చేరుకోవాలని అన్నారు ఈ సమావేశంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు - ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

- ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు
- విద్యాశాఖ అధికారి పుల్లయ్య



**బోనకల్,జూన్ 19,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సమాచార,పౌర సంబంధాల శాఖ వారి యొక్క ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చాపలమడుగు కోటేశ్వరరావు బృందం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాలలు వద్దు – ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచితంగా విద్య,మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనం ఒక్కొక్కరికి రెండు జతల ఉచిత యూనిఫాం,ఉచితంగా పాఠ్యపుస్తకాలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుందని ప్రైవేటు పాఠశాలలకూ ధీటుగా ఇంగ్లీష్‌లో ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యను అందిస్తుందని వివరించారు.విద్యాశాఖ అధికారి దామల పుల్ల య్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు,బంక భద్రయ్య,బాణోత్ రవి,పరకాల అజయ్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో 301 కోట్ల 31 లక్షల రైతు భరోసా నిధులు జమ

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక రైతుల ఖాతాల్లో 301 కోట్ల 31 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 3 లక్షల 6 వేల 920 మంది రైతులకు 301 కోట్ల 31 లక్షల 64 వేల 598 రూపాయలను రైతు భరోసా వానాకాలం–2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

## పోల్ టాక్స్ విషయంలో ప్రస్తుతం కేబుల్ ఆపరేటర్లను ఇబ్బంది పెట్ట వద్ద: సిఎండి

**నేలకొండపల్లి, జూన్ 19 ప్రజాజ్యోతి:** ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి,ని కలిసి విద్యుత్ పోల్ ట్యాక్స్ సమస్య పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడే ఉన్నా ఖమ్మం ఎలక్ట్రికల్ ఎస్ ఈ ని పిలిసి మాట్లాడటం జరిగింది ఎస్ ఈ మాట్లాడుతూ ప్రస్తుతం కేబుల్ ఆపరేటర్లను ఇబ్బంది పెట్ట వద్దని వారి జోలికి వెళ్ళవద్దని సి ఎం డి మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్టు తెలియ జేయడం జరిగింది. రాష్ట్ర కేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు పమ్మి సురేష్, ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఈ పోల్ ట్యాక్స్ పూర్తిగా పోయేంతవరకూ కేబుల్ ఆపరేటర్ మిత్రులందరూ అప్రమత్తంగా ఉండాలనీ యూనియన్ పరంగా ఇచ్చే భవిష్యత్తు కార్యాచరణకు ప్రతి ఒక్క ఆపరేటర్ తమ వంతు బాధ్యతగా మన కేబుల్ వ్యవస్థను పరిరక్షించుకొనే ఉద్యమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తూ



ఈ కార్యక్రమంలో కేబుల్ అసోసియేషన్ ప్రతినిధులుతెలంగాణ రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పమ్మి సురేష్ జిల్లా నాయకులు కన్నోబోయిన సీతారామయ్య, గంజికుంట్ల వెంకన్న, దమ్మాలపాటి రమేష్, గుర్రం వెంకటేశ్వర్లు, బాల నాగేశ్వరరావు డివిజన్ నాయకులు మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం టి జీ ఎస్ఎంఎస్ సి ఓ ఎస్ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## బానోతు సరోజ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

- ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.
- మాజీ సర్పంచ్ సక్రాం కుటుంబానికి అండగా ఉంటా.
- వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ .



**కారేపల్లి, జూన్19,ప్రజా జ్యోతి:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిత్యం జీవితంలో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించా లని వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు లావుడియా రాములు నాయక్ పిలుపునిచ్చారు. సింగరేణి మండల పరిధిలోని గేటురేలకాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు సక్రాం సతీమణి బానోత్ సరోజ ఇటీ వల గుండెపోటుతో మృతి చెందింది. సరోజ సంస్మరణ సభ రేలకాయలపల్లిలో గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ హాజరై సరోజ చిత్రపటానికి పూలమాలలేసి ఘననివాళులర్పించారు. అనంతరం మృతు రాలి భర్త సంక్రాంతో పాటు ఆమె కుమారులు కూతుర్లను పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబానికి అండగా ఉంటా మన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల,మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్,వున్నం వీరేందర్,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్,డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరోలాల్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,అజ్మీర వీరన్న,బానోతు రామ్మూర్తి రామ్మూర్తి,మేదరి టోనీ,అడప పుల్లారావు,కడియాల రాజు, ధరావత్ పాండ్యా నాయక్, బానోత్ శంకర్,వికాస్,గణిత సత్యనారాయణ, ముత్యాలరావు, సైదులు,ధారావత్ బద్రు నాయక్,గడ్డం వెంకటేశ్వర్లు,మాజీ సర్పం చులు భూక్య రమణ, బానోతు మారు సక్రు,భూక్య రంగారావు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో సీట్ల భర్తీకు దరఖాస్తుల స్వీకరణ



**కారేపల్లి,జూన్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన బాలుర వసతి గృహంలో సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్న ట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూనావత్ శ్రీనివాసరావు తెలి పారు.స్థానిక పాఠశాలలో గురు వారం పాఠశాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 6,7, 8,9,10 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో మా పాఠశాల విద్యార్థులు అందరూ పాసైనారు. మా పాఠశాల నందు అన్ని వసతులతో విద్య బోధన నిర్వహించబడును. ఉపాధ్యాయులందరూ ఉన్నత చదువులు చదివిన వారు, విద్యాబోధన విద్యార్థులకు అర్థమైన రీతిలో బోధించగలరు.గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు డి.బిక్షం,బి.వెంకటేష్,జి.సక్రాం, ఎం. రాంబాబు,జి.వీరన్న,ధరావత్ సుశీల, జి.శ్యామల,డి.తార,సిహెచ్. వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ

- పాత నేరస్థుల కదలికలపై ఆరా
- వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని సూచన



**బోనకల్,జూన్ 19,(ప్రజాజ్యోతి):**పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5ఎస్ అమలు, ఎచ్ఆర్ఎంఎస్,జనరల్ డైరీ రికార్డులు,కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు.రిసెప్షన్,పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు, స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్,పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు.పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో ఎస్సై వెంకన్నను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణాను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## బాబా వారికి వెండి పాత్ర వితరణ





**పెనుబల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని వివిఎం బంజర శ్రీ రాజ సాయి మందిరానికి గురువారం పసుమర్తి శ్రీనివాసరావు అనిత దంపతులు వారి కుమారుడు ముఖేష్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా వెండి అన్నప్రసాద్ నివేదన చేయుటకు 35 వేల రూపాయల విలువ గలిగిన వెండి పాత్రను బాబా వారికి బహుకరించారు. గతంలో కూడా బాబా వారికి వెండి కిరీటాన్ని బాబావారికి ఈ దంపతులు బహుకరించారు. ముఖేష్‌గుప్తా పుట్టినరోజు వేడుకను కూడా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖేష్ గుప్తా కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బాబా వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా పసుమర్తి శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల పై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయి మణికంఠ,జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, ఎన్ ఉమా, శ్యామల, తదితర భక్తులు పాల్గొన్నారు.